# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

బుధవారం 22 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 22, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES






చిగురుమామిడి: రోడ్ షోకు తరలివచ్చిన అశేషజనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్

# కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమైతం

.. 16లో

- కేసీఆర్ అంటే నమ్మకం.. విశ్వాసం
- దొంగల చేతితో పెడితే తెలంగాణ ఉంటదా?
- కర్ణాటక చీకట్లు కావాలా..? కట్కేస్తే వచ్చే కరెంట్ కావాలా..?
- ఆలోచించి ఓటు వేయండి
- ఆరు నెలల్లో గౌరవెల్లి నీళ్లిస్తాం
- ఒగులాపూర్ రైతుల సమస్యలు పరిష్కరిస్తాం
- మంచి మనిషి సతీశ్‌కుమార్‌ను గెలిపించండి
- చిగురుమామిడి రోడ్‌షోలో మంత్రి హరీశ్‌రావు
- భారీగా తరలి వచ్చిన జనం
- మంత్రికి ఘన స్వాగతం

''కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమవుతం.. ఆరు గ్యారంటీల మాట దేవుడెరుగు. ఆరు నెలలకో ముఖ్యమంత్రి మారుతడు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చేతిలో రాష్ట్రం ఉంటేనే బాగుంటుంది. అదే కాంగ్రెస్ దొంగల చేతికి పోతే ఆగమవుతుంది. ఎన్నికలంటే మూడొద్దుల పండగ కాదు.. ఐదేండ్ల మన భవిష్యత్తు. మనం ఎవరికి ఓటేస్తే బాగుపడతామో ఆలోచించాలి. కాంగ్రెస్ అంటే మోసకారి పార్టీ. ఇది నేనంటున్న మాట కాదు. కర్నాటక ప్రజలు అంటున్నారు. కట్కేస్తే వచ్చే కరెంటు కావాలా..? కర్ణాటక చీకట్లు కావాలా..? ఆలోచించి ఓటేయండి. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ మంచి మనిషి. ఆయనను గెలిపించండి. ఆరు నెలల్లో గౌరవెల్లి నీళ్లిస్త.. ఒగులాపూర్ రైతుల సమస్యలు పరిష్కరిస్త..'' అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు మద్దతుగా చిగురుమామిడి, హుస్నాబాద్ మండల కేంద్రాల్లో నిర్వహించిన భారీ రోడ్ షోల్లో ఆయన ప్రసంగించారు.

**- కరీంనగర్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ)/చిగురుమామిడి**

# కాంగ్రెస్, బీజేపీని నమ్మవద్దు



- కమెడియన్లను మించిన బండి సంజయ్
- టికెట్లు ఇస్తానని కోట్లు వసూలు చేసిండు
- కాంగ్రెస్ అభ్యర్థి 12 ఇండ్లు కట్టుకున్నడు.. జీపీ భవనం మాత్రం కట్టలేదు
- బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ ధ్వజం
- కరీంనగర్‌లోని పలు డివిజన్లు, బొమ్మకల్‌లో విస్తృత ప్రచారం

.. 3లో

కరీంనగర్: బొమ్మకల్‌లో రైతులతో కలిసి నృత్యం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కటిక చీకటే
- ఈటల గెలిచి రెండేళ్లయినా తట్టెడు మట్టి పొయ్యలేదు
- సీఎం కేసీఆర్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు
- హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి
- వీణవంక మండలంలో ప్రచారం

.. 3లో



వీణవంక: రామకృష్ణాపూర్‌లో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి



## రైతులకు మళ్లీ కన్నీళ్లే..

నాకు తొమ్మిదెకరాల భూమి ఉన్నది. 35 ఏండ్ల నుంచి ఎవుసంజేత్తన్న. రెండు బావులున్నయి. ఒకప్పుడు బాయిల నీళ్ళుంటే కరెంట్ ఉండేది గాదు.. కరెంట్ ఉంటే బాయిల నీళ్లు ఉండేటియిగాదు. కరెంట్ ఎప్పుడు అస్తదో తెల్వక రాత్రనక, పగలనక బాయికాడ కావలిగాసుకుంటుండేది. కరెంట్ ఎక్కువ తక్కువ అచ్చి మోటర్లు కాలిపోయేది. ఫీజు వైర్లు పెట్టవోయి షాకులు గొట్టి చాలా మంది చనిపోయేది. ఇచ్చే 6 గంటల కరెంట్ ఏ లైన్‌కు అస్తదో తెల్వక, తీగలు తగిలిచ్చుకుంటే పాణాల మీదికి అచ్చేది. కరెంట్ సరిపోక ఏసిన పంటలో సగం ఎండిపోయేది. పెట్టువడి గూడా ఎల్లక అప్పులపాలయ్యేటోళ్లం. ఆనాడు రైతులం పడ్డ కష్టాలు ఎప్పటికీ మర్చిపోం. తెలంగాణ అచ్చినంక 24 గంటల కరెంట్, పుష్కలమైన నీళ్ళు ఉంటన్నయి గావట్టి మోటర్లు కాలుడు లేదు. పంటలు ఎండుడు లేదు. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే పాత రోజులే అస్తయి. రైతులకు మళ్లీ కన్నీళ్లే.

**- మేకల సత్యనారాయణరెడ్డి, రైతు, మామిడాలపల్లి (వీణవంక)**

# నువ్వద్దు.. నీ కరెంటద్దు

..మధ్యపేజీలో

## కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే

- యాబై ఏండ్లలో చేసిందేమీ లేదు
- ఇప్పుడొచ్చి మళ్లీ మాయమాటలు చెబుతున్రు
- పూటకో మాటతో ఆగం చేస్తున్రు
- మూడు గంటల కరెంట్‌తో ఎకురమైనా తడుస్తదా..
- 10 హెచ్‌పీ మోటర్లతో ఏం ఫాయిదా..
- మమ్మల్ని అప్పుల పాలు చేసేందుకేనా..
- ఒక్కో రైతు లక్ష రూపాయలు ఎక్కన్నుంచి తెస్తడు
- స్పష్టం చేస్తున్న రైతులోకం

'కాంగ్రెసోళ్లకు ఎద్దెర్కనా.. ఎవుసమెర్కనా..? ఎవుసం చేసెటోళ్లకైతే రైతుల బాధలు తెలుస్తయి. వీళ్లకేం తెలుస్తయి? అందుకే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్రు. మూడు గంటల కరెంట్ చాలంటున్రు. ఎట్ల సాధ్యమంటే మళ్లీ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్రు? ఒక్కో రైతు రూ.లక్ష ఖర్చు వెట్టి పెద్ద మోటర్ కొనాలా..? వాటితో మాకు ఏం ఫాయిదా..? మాపై భారం వేసి అప్పుల పాల్జేసేందుకేనా..? యాభై ఏండ్లు అధికారంల ఉండి ఏం చేయలె. ఓ కరెంట్ సక్కగియ్యలె. నీళ్లియ్యలె. పంటలు ఎండుతున్నా పట్టించుకోలె. ఆఖరుకు రైతు సచ్చిపోయినా ఆ కుటుంబాన్ని ఆదుకోలె. ఇప్పుడేమో పూటకోమాట చెప్పి పరేషాన్ చేస్తున్రు. వాళ్లను నమ్మద్దు.. వాళ్ల కరెంట్ అసలే వద్దు' అని జిల్లా రైతులు కుండబద్ధలు కొడుతున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలపై మండిపడుతున్నారు. ఏ పార్టీ అయినా ప్రజలకు మేలు చేసేలా మాట్లాడాలే గానీ, ఇలా ఆగం చేయద్దని సూచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**








## ధరణితోటి లొల్లుల్లేకుండున్నం

ఎన్కట భూమి పట్టాలే సరిగ్గ లేకుండె. లొల్లులు, కొట్లాటలు, పంచాయితీలు పెట్టుకుని స్టేషన్ల చుట్టూ తిరుగుతుంటిమి. ఒక్కొక్కల భూమి ఎవ్వల పేరు మీదో ఉండేది. ఆఫీసులోళ్లు ఎవ్వలకు పడితే వాళ్లకు రాసేటోళ్లు. పేపర్ల ఎక్కించెటోళ్లు. పైరోగులదే నడిసేది. ఇప్పుడట్లా లేదు కదా..? ధరణి అచ్చిన తర్వాత లొల్లుల్లేకుండా పోయినయ్. సర్వేల తర్వాత ఎవ్వల భూమి వాళ్ల పేరు మీదెక్కింది. ధరణితోటి రైతుబంధు అత్తంది. పెట్టుబడి సమయంల ఫోన్‌కు ట్రింగ్‌మని మెస్సేజ్ అత్తంది. బ్యాంకుల పైసలు పడ్తనయ్. ఇది నాదొక్కడిది కాదు. అందరిది. మళ్ల ధరణిపోతే ఇబ్బందే. కొత్త లొల్లులు స్టార్టైతయ్. ఆ కాలమ్, ఈ కాలమ్ పెడితే.. అసలు భూమిన్నోడికి ఇబ్బందులత్తయ్.

**- పోల్నేని సంపత్‌రావు, రైతు, కేశవాపూర్ (జమ్మికుంట)**

# ధరణి ఎత్తేస్తే దోపిడే

- మళ్లీ ఎనకటి 'కాలం' వస్తది
- పైరవీకారులు రాజ్యమేలుతరు
- పహాణి కావాలన్నా కాళ్లరిగేలా తిప్పుకుంటరు
- రైతులను కాంగ్రెస్ ముంచాలని చూస్తున్నది
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

..మధ్యపేజీలో